WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంచార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు ప్రకృతి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం

వరంగల్
ఆదివారం 6 అక్టోబర్ 2024
పేజీలు :8

హన్మకొండ-భూపాలపల్లి-ములుగు-మహబూబాబాద్-జనగాం

## చివరి ఆయకట్టుకు
# నీరేదీ?

అధ్వానంగా కాల్వలు..
ఎండుతున్న పంటలు
ఆందోళనలో అన్నదాతలు..
పట్టించుకోని అధికారులు





**ఖానాపురం,**

పంట కాల్వల నిండా గుర్రపుడెక్క, సిల్ట్ పెరిగిపోయి నీటి ప్రవాహానికి అడ్డుగా ఉండడంతో పాకాల చివరి ఆయకట్టుకు నీరందని పరిస్థితి దాపురించింది. పంట కాల్వలను శుభ్రం చేసి సక్రమంగా నీరందించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 15 రోజులుగా చివరి ఆయకట్టుకు నీరందక పంట లు ఎండిపోతుండడంతో ఆందోళన చెందుతున్నారు. తుంగబంధం కాల్వ పారకం కొత్తూరు గ్రామ శివారు దుంపిళ్లపాయ ప్రాంతంలో 300 ఎకరాల్లో, మండల పరిధిలోని రంగాపురం, చెన్నారావుపేట మండలాల సరిహద్దులోని గంగదేవిపాయ ప్రాంతంలో 300 ఎకరాల్లో రైతులు వరి పంటను సాగుచేస్తున్నారు. నాట్లు వేసినప్పటి నుంచి నేటి వరకు రైతులకు ఏనాడు పంట కాల్వల ద్వారా సక్రమంగా నీ రందలేదు. వర్షాల మీ దనే ఆధారపడి రైతులు పంటలను సాగు చేస్తున్నారు. 15 రోజుల నుంచి వర్షాలు తగ్గుముఖం పట్టడంతో దుంపిళ్లపాయ ప్రాం తంలో 200 ఎకరాలో పంటలు ఎండిపోతున్నా యి. బోర్లు, బావుల మీద ఆధారపడి మరో 100 ఎకరాల్లో రైతులు ఎలాగోలా పంటలు పండించుకుంటున్నారు. పాకాల అంటేనే పంట కాల్వల ద్వారా సాగవుతుందనే నానుడి ఉంది. ప్రస్తుతం వర్షాలు, బావులు, బోర్లపై అధారపడాల్సిన పరిస్థితి తయారైందని రైతులు -మిగతా2లో



## నగరం చుట్టూ
# రిసార్టులు

ఇప్పటికే 20 వరకు వెలిసిన సేద తీరే కేంద్రాలు
అందమైన అలంకరణలు.. ఆకట్టుకునే వాతావరణం
సెలవు రోజుల్లో క్యూ కడుతున్న ప్రజలు
పార్టీలు, శుభకార్యాలకు ఆసక్తి కనబరుస్తున్న జనం

-2లో

# నగరం చుట్టూ రిసార్టులు

ఒకప్పుడు నగర ప్రజలు సేద తీరాలంటే ఏ పార్కుకో, సినిమాకో వెళ్లేవారు. కుటుంబంతో కలిసి ఆనందంగా గడిపేవారు. ప్రస్తుతం పరిస్థితులు మారాయి. పట్టణీకరణ వేగంగా విస్తరిస్తున్నది. దీనికి తోడు డబ్బు సంపాదనే ధ్యేయంగా ప్రజలు ఉరుకులు, పరుగుల జీవితాన్ని గడుపుతున్నారు. ఎప్పుడో సేద తీరాలనుకుంటే సరైన ప్రదేశాలు లేక ఇబ్బందులు పడుతున్నారు. పట్టణాల్లో ఖాళీ ప్రదేశాలు మాయమై కమర్షియల్ కాంప్లెక్స్‌లు వెలుస్తున్నాయి. పోనీ ఎక్కడికైనా టూర్ వెళ్దామంటే సెలవు దొరకక, సమయం సరిపోక ఆ ఆలోచనను విరమించుకుంటున్నారు. కనీసం వీకెండ్‌లోనైనా దగ్గరలోని పర్యాటక ప్రదేశాలకు వెళ్లేందుకు ప్లాన్ వేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కొందరు రిసార్ట్ కల్చర్‌ను పరిచయం చేస్తున్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్ తర్వాతి నగరంగా.. విద్యా కేంద్రాలకు నెలవుగా ప్రసిద్ధి చెందిన వరంగల్ చుట్టూ అందమైన అలంకరణలు.. ఆహ్లాదకరమైన వాతావరణంతో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే నగరం వెలుపల వెలసిన 20 వరకు రిసార్ట్‌ల్లో సేద తీరేందుకు నగర ప్రజలు క్యూ కడుతున్నారు. పార్టీలు, శుభకార్యాలు జరుపుకొనేందుకు ఆసక్తి చూపుతున్నారు. హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా పేరున్న వరంగల్ మరింత విస్తరిస్తున్నది. పెద్ద ఎత్తున విద్యా సంస్థలు ఏర్పాటవుతుండడంతో వీటిల్లో చదువుకునేందుకు దేశ, విదేశాల నుంచి విద్యార్థులు వస్తున్నారు. ఇవి కాకుండా ఐటీ పరిశ్రమలు, ఇతరత్రా వ్యాపార, వాణిస్య సంస్థలు తమ బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నాయి. దీంతో ఇక్కడి వారితో పాటు వేల సంఖ్యలో ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపార వేత్తలు నగరంలో నివాసముంటున్నారు. వీరంతా కుటుంబాలతో సేద తీరేందుకు సెలవు దినాల్లో హైదరాబాద్‌కు పయనమవుతున్నారు. వీరి అవసరాలను పసిగట్టిన మామిడి తోటల యజమానులు రిసార్టుల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వరంగల్ నగరానికి 20 కిలోమీటర్ల పరిధిలో సుమారు 600 ఎకరాల్లో పలువురు రైతులు, వ్యాపారులు, అధికారులకు సంబంధించిన మామిడి తోటలున్నాయి. వీటి ద్వారా ఏటా పంట మాత్రమే తీసుకునే వారు. ఆ తోటల్లోనే మరింత ఆదా యం కోసం మామిడి చెట్లను తొలగించకుండానే రిసార్టులను తీర్చిదిద్దుతున్నారు. స్విమ్మింగ్ పూల్స్, అందమైన గదులు, గ్రామీణ సంస్కృతి ఉట్టి పడే వాతావరణంతో ఆకట్టునేలా ఏర్పా ట్లు చేస్తున్నారు. వ్యవసాయ పనిముట్లు, చిన్నారుల ఆట వస్తువులను అందుబాటులో ఉంచుతున్నారు. అందమైన పలు విగ్రహాలు, సువాసన వెదజల్లే పూ[illegible]ల్లు పెంచుతున్నారు. చిన్నచిన్న పార్టీలు, శుభకార్యాలు చేసుకునేందుకు వీలుగా హాళ్లను సైతం నిర్మిస్తున్నారు.

### సెలవు దినాల్లో సందడే..

నగరం చుట్టూ నిర్మించిన పలు రిసార్టుల వివరాలను సోషల్ మీడియా వేదికగా యాజమానులు ప్రచారం చేసుకుంటున్నారు. దీంతో సెలవులు, వీకెండ్‌ను ఎంజాయ్ చేసేందుకు నగర వాసులు అక్కడికి వెళ్తున్నారు. కొందరు కుటుంబాలతో జాలీగా గడిపి వస్తుండగా మరికొందరు స్నేహితులతో వెళ్లి వస్తున్నారు. ఇంకొందరు చిన్న చిన్న పార్టీలు చేసుకుంటుండగా, కొందరు బర్త్‌డేలు, ఎంగేజ్‌మెంట్లు తదితర శు భకార్యాలను ఇక్కడే ప్లాన్ చేసుకుంటున్నారు. కొన్ని ప్రైవేట్ కంపనీలు తమ వ్యాపార సమావేశాలను కూడా రిసార్టుల్లోనే నిర్వహిస్తున్నాయి. ప్రశాంతంగా, పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరంగా ఉండే ఈ రిసార్ట్‌లకు ప్రాధాన్యత పెరుగుతున్నది. కొన్ని రిసార్టుల్లో రుచికరమైన ఆహారాన్ని కూడా అందిస్తున్నారు. ప్రస్తుతం ఇవి ప్రారంభ దశలోనే ఉండడంతో చార్జీలు కూడా తక్కువగానే ఉన్నట్లు చెబుతున్నారు.

## పోటీ పడి పెరుగుతున్న టామాటా, ఉల్లి

**హైదరాబాద్ :** టమాటా ధరలు ఒక్కసారిగా సెంచరీ కొట్టేస్తోంది. ఎక్కడ చూసీన 80 రూపాయ కంటే తక్కువకు కిలో టమాటా దొరకడం లేదు. నిన్న మొన్నటి వరకు 50రూపాయల్లోపు ధర పలికే టమాటా ఇప్పుడు ఒక్కసారిగా డబుల్ అయిపోయింది. కొనేందుకు వెళ్తున్న వినియోగదారులు నిరాశతో వెనుదిరుగుతున్నారు. ఉన్న వాటినోత సరిపెట్టుకుంటున్నారు. అసలే పండగ సీజన్ ఆపై ధర పెరిగిపోవడంతో ఏం తినాలని వాపోతున్నారు. టమాటా లేనిదే దాదాపు ఎవరింట్లో కూడా వంట పూర్తి కాదు. వెజ్ ఆర్ నాన్‌వెజ్ ఏం వండినా టమాటా ఉంటే ఆ వంటకానికి అదనపు రుచి వస్తుంది. కుటుంబా నికి సరిపడేలా వంటకం పూర్తి అవుతుంది.ఇప్పుడు టమాటో వందకు చేరుకోవడంతో వినియోగదారులు ప్రత్యామ్నాయాలు చూసుకుంటున్నారు. కొందరు చింతపండును వినియోగిస్తుంటే మరికొందరు నిమ్మకాయలతో సరిపెట్టుకుంటున్నారు. ఈ మధ్యకాలం లో వాతావరణ పరిస్థితులకు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో పంటలు బాగా దెబ్బతిన్నా యి. అక్కడ పండించే పంట పూర్తిగా నాశనమైపోయింది. అక్కడి దిగుబడి పూర్తిగా పడిపోయింది. మధనపల్లిలో పరిస్థితి అంతే ఉంది. ఈ మూడు ప్రాంతాల నుంచి వచ్చే టమాటా ఒక్కసారిగా తగ్గిపోవడంతో పరిస్థితి మారిపోయింది. మొన్నటి వరకు యాభైరూపాయల వరకు ఉండే టమాటా ధరలు ఇప్పుడు ఏకంగా వంద రూపాయలకు చేరాయి. ఇప్పట్లో ఈ ధరలు తగ్గే అవకాశం లేదని తెలుస్తోంది. మదనపల్లె మార్కెట్‌లోనే టమాటా ధర 80 రూపాయలకుపైగా పలుకుతోంది. అంటే మిగతా ప్రాంతాలకు ఆ సరకు వెళ్లే సరికి వంద రూపాయలకు పైమాటే అంటున్నారు. ఉల్లిగడ్డల ధరలు కూడా ఆ స్థాయిలోనే కనిపిస్తున్నాయి. మహారాష్ట్ర నుంచి సరిపడా సరకు రాకపోవడంతో ఉల్లి రేటు పెరిగిపోతోంది. అది కూడా క్వాలిటీ ఉండటం లేదన్నది వినియోగదారులు చెబుతున్న మాట.

## చివరి ఆయకట్టుకు నీరేదీ?

-మొదటి పేజి తరువాయి

వాపోతున్నారు. దుంపిళ్లపాయ ప్రాంతంలో తుంగబంధం కాల్వ పూర్తిగా ఎండిపోవడంతో రైతులు ఇరిగేషన్ అధికారులకు పలు సార్లు తమ గోడు విన్నవించుకున్నప్పటికీ పట్టించుకున్న దాఖలాలు లేవు. పంట పొట్టదశకు చేరుకుంటున్న ఈ సమయంలో నీరందక పంటలు ఎండిపోతుండడంతో రైతన్నలు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి దుంపిళ్లపాయ ప్రాంతంలోని పంటలకు నీరందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

# పూలనే పూజించి దేవతలా చూసుకునే గొప్ప పండుగ బతుకమ్మ

### జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్



**జగిత్యాల :** తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శనివారం రోజున కలెక్టరేట్ సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు వారి వారి శాఖల ద్వారా బతుకమ్మను తీరొక్క పూలతో తయారు చేసి మధ్యలో పెట్టి కోలాటాలు ఉయ్యాల పాటలు డీజే పాటల నడుమ బతుకమ్మ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆయన సతిమణితో కలిసి ఉద్యోగులతో బతుకమ్మ ఆడి పాడి వేడుకలలో పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. మన పండగ మన సంస్కృతి మన సాంప్రదాయానికి ప్రతీక ఆడపడుచుల ఔన్నత్యానికి సూచిక అన్నారు. తొమ్మిది రోజులపాటు అడబిడ్డలు అందరూ కలిసి తీరొక్క పూలు, తీరొక్క రంగులతో ఆడుకునే గొప్ప పండగ బతుకమ్మ అని అన్నారు. మహిళలు ఎంతో ఇష్టంతో పూలను పేర్చి గౌరమ్మను తీర్చి కోరిన కోరికలు ఫలించాలనే నమ్మకంతో ఈ బతుకమ్మ పండుగ జరుపుతారని, దేశంలో పూలను పూజించి ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఇలాంటి సంస్కృతి మన తెలంగాణలోనే ఉందని, బతుకమ్మ పండుగను అధికారికంగా రాష్ట్ర పండుగగా గుర్తించారని అన్నారు. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని, బతుకమ్మ పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. రాంబాబు, గౌతమ్ రెడ్డి, జిల్లా సంక్షేమ శాఖ అధికారి నరేష్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, వివిధ జిల్లా శాఖ అధికారులు, మహిళా ఉద్యోగులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సిపిఐ (ఎం) చేయూత

– గుండెపుడిలో బియ్యం పంపిణీ



మరిపెడ,అక్టోబర్05(ప్రజా జ్యోతి) :

ఇటీవల కాలంలో గాలివాన బీభత్సంనికి చెట్టు కూలి దళితుల ఇండ్లు నేలకు కూలిన విషయం తెలిసిందే, ఆ బాధితులకు సిపిఐ(ఎం) గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం గుండెపూడి గ్రామంలో వడ్లకొండ వీరన్న, సోమక్క,రాజేష్ కుటుంబానికి ఒక్కంటికి 25 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేసి సిపిఐ(ఎం) వారికి భరోసా కల్పించింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ ప్రధాన కార్యదర్శి గుండగాని మధుసూదన్ మాట్లాడుతూ ఘటన జరిగి నాలుగు రోజులు అవుతున్న అధికారులు వచ్చి చూసి వెళ్లారే తప్ప వారికి తక్షణ సహాయం కింద ఎలాంటి సాయం చేయలేదని మధు విమర్శించారు. ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేగాక ఇక ఆగస్టు నెలలో కురిసిన భారీ వర్షాలకు వరదలకు తీవ్రంగా నష్టపోయిన రైతులకు నేటికీ పంట నష్టపరిహారం అందలేదని వాటిని వెంటనే మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల సిపిఐ (ఎం) ఆధ్వర్యంలో బాధితులకు బాసటగా ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శిలు బోడపాట్ల రాజశేఖర్, షేక్ షరీఫ్, నాయకులు ఇమామ్ సాబ్,వడ్లకొండ ఉప్పలయ్య, వెంకన్న, కలకొండ మహేష్, తదితరులు ఉన్నారు.

## వేంశెట్టి సత్యనారాయణ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్



కేసముద్రం ,అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):

శనివారం కేసముద్రం విలేజ్ లో వేంశెట్టి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు అయిన సత్యనారాయణ కుమారులు నారాయణ,శ్రీను, రమేష్,కృష్ణమూర్తి, మహేష్,వేణు లను సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పరమార్శించి వారికి ప్రగాఢ సానుభూతిని తెలిపి సత్యనారాయణ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ తో పాటు మాజీ సర్పంచ్ గుతుప మణి రమేష్,కీర్తి సుధాకర్, ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్,శ్రీను,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## దేవి నవరాత్రుల సందర్భంగా, దేవాలయాలలో కనీస ఏర్పాట్లను మరచిన దేవదాయ శాఖ మాత్యులు



వరంగల్ తూర్పు అక్టోబర్ 05 ప్రజాజ్యోతి :

శతబ్దాల చరిత్రకు నిలువెత్తు సాక్ష్యంగా నిలిచినా ఓరుగల్లు నగరం నేడు దేవి నవరాత్రుల సందర్భంగా వేలవేల పోయింది. ఒకప్పుడు సాంస్కృతిక వారధికి చిహ్నంగా ఉండి, కాకతీయుల కాలంలో ఉన్న వైభవాన్ని ప్రస్తుత ప్రభుత్వంలో ఉన్న దేవాదాయ శాఖ మంత్రి నవరాత్రుల సందర్బంగా సరైన ఏర్పాట్లు చేయలేదని వరంగల్ పట్టణంలోని ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తమవుతున్న నేపథ్యంలో... భారతీయ జనతా పార్టీ, జిల్లా అధికార ప్రతినిధి ఆడెపు వెంకటేష్ గారు మాట్లాడుతూ దేశంలో ఎంతో ఘనంగా, వైభవోపేతంగా నిర్వహించే దేవి నవరాత్రులకు సంబంధించి కనీసం గుడిలో విధ్యుత్ దీపాల అలంకరణలు, భక్తులకు ఇబ్బంది కాకుండా ఏర్పాట్లు, గుడి అవరణములు క్లీన్ చేయడం లాంటి కార్యక్రమాలను నిర్వహించడంలో దేవాదాయ శాఖ మంత్రి విఫలమయ్యారని తెలిపారు. అలాగే తెలంగాణలో ఎంతో ఘనంగా జరుపుకునే బతుకమ్మ పండుగను కూడా దృష్టిలో పెట్టుకొని బతుకమ్మను ఆడుకునే ప్రదేశంలో సరైన ఏర్పాట్లు మరియు మహిళలకు రక్షణంగా పోలీస్ బందోబస్తు నిర్వహణ పై దృష్టిపెట్టాలని, దేవాదాయ శాఖ మంత్రి వర్యులు త్వరంగా స్పందించాలని వెంకటేష్ గారు సూచించారు. గత ప్రభుత్వం నవరాత్రుల ఉత్సవాలకు ఎంతో కొంత ద్రుష్టి సారించిన ఈ ప్రభుత్వం పట్టించుకోలేదని, తక్షణమే వరంగల్ జిల్లాలలోని అన్ని దేవాలయాలలో విధ్యుత్ కాంతులతో అలంకరణలు చేయకపోతే ఈ ప్రభుత్వం జగన్మాత అగ్రహానికి కొట్టుకోపోవడం కాయమని హెచ్చరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయి - సి ఐ శ్రీనివాస్





ఏటూరునాగారం, అక్టోబర్ 5,(ప్రజా జ్యోతి)

హెూప్ స్వచ్ఛంద సంస్థ మంగపేట వారి ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న ములుగు జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ను ఏటూరు నాగారం సి ఐ శ్రీనివాస్ ఈరోజు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయి అని, క్రీడల తో స్నేహ సంబంధాలు పెంచుకోవచ్చని తెలిపారు. హెూప్ స్వచ్ఛంద సంస్థ వారు నిర్వహిస్తున్న ఈ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం గా పూర్తి అవడానికి క్రీడాకారులు సహకరించాలని కోరారు. హెూప్ స్వచ్ఛంద సంస్థ వారు ప్రజల కి ఉపయోగ పడే మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెూప్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు సయ్యద్ ఖలీద్,ఏటూరు నాగారం, మంగపేట యస్ ఐ లు తాజుద్దీన్, టి వి ఆర్ సూరి , జిల్లా మైనారిటీ అధ్యక్షులు అయ్యుబ్ ,మండల అధ్యక్షులు చిట్టమట రఘు జిల్లా కో ఆప్షన్ మెంబెర్ వాలియాబీ సలీం ,హెూప్ ప్రధాన కార్యదర్శి ఫయాజ్ ,ఉపాధ్యక్షులు మినహాజ్ ,హెూప్ సభ్యులు ప్రశాంత్ ,రవితేజ ,రియాజ్ ,అన్వార్ ,షారు ,ఇర్ఫాన్ ,తరుణ్ ,షహీద్ సుమన్ ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

## సామూహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము

-పంచదశ వార్షిక దేవీ శరన్నవరాత్రోత్సవాలలో భాగంగా 3వ రోజు అమ్మ వారి అలంకరణ కాత్యాయని దేవి.



కేసముద్రం, అక్టోబర్ 5(ప్రజాజ్యోతి):

మండల కేంద్రం లోని ఆర్యవైశ్యభవన్ లో శనివారం సామాహిక మహాన్యాస పూర్వక శతాధిక రుద్రాభిషేకము నిర్వహించడం జరిగింది . ఈకార్యక్రమం లో 96 రకాల ఓషదీ , పత్రి మరియు రకరకాల పండ్ల రసాలతో, సుగంధ ద్రవ్యాలతో అభిషేకము నిర్వహించడం జరిగింది. సుమారు 100 మంది జంటలు ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. శ్రీ మాతా వెల్ఫేర్ అసోసియేషన్ సహకాముతో శ్రీవాసవి మిత్రమండలి ఆధ్వర్యము లో నిర్వహించిన ఈకార్యక్రమంలో సామ ప్రసాద్, తాటికొండ సాగర్, మాలె రవి, వోమ సంతోష్, లెంకలపెల్లి సంతోష్, భోగోజు నాగేశ్వరాచారి, వేణుగోపాలాచారి, భోనగిరి శ్రీకాంత్, సామ ప్రకాష్ , రాపోలు శ్రీనివాస్, శ్రీరాం చంద్రన్, వోలం ప్రభుకిరణ్, శ్రీరాం కిరణ్, తొనుపునూరి భాస్కర్, చిల్లంచర్ల సతీష్, కొత్తపల్లి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కొండా సురేఖమ్మను విమర్శిస్తే సహించేది లేదు

**-మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి-కుమారస్వామి**

**మొగుళ్లపల్లి అక్టోబర్ 05 ప్రజాజ్యోతి:**

సామాన్య పేద ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో అనునిత్యం. .ప్రజాసేవకై అంకితమై. .పేద ప్రజల సమస్యల్లో మేమున్నామంటూ. .అధికారంలో ఉన్న లేకపోయినప్పటికీ బహుజన నాయకురాలిగా. .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కేబినెట్ మంత్రిగా కొనసాగుతున్న గుణంలో సీతాదేవిలాంటి అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖమ్మ తాను ఇన్చార్జి మంత్రిగా ఉన్న సిద్దిపేట జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా పాల్గొన్న సమావేశంలో బిజెపి ఎంపీ రఘునందన్ రావు అక్కడి సమస్యలను మంత్రి కొండా సురేఖమ్మ దృష్టికి తీసుకెళ్లి సోదర. సోదరీ భావంతో..అక్క అంటూ నూలు పోగులకు సంబంధించి దండ తీసుకురాగా..అప్పటికే రెండు రంగుల దండాగా భావించిన సురేఖమ్మ రఘునందన్ రావును అడగగా..మన జాతీయ జెండా 3వ కలర్ తెలుపు రంగు కూడా ఉంది అక్క అని రఘునందన్ రావు సమాధానం ఇచ్చి..సమస్యల రూపంలో దండా వేయగా..దానిని బీఆర్ఎస్ నీతిమాలిన కుక్కలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు తీసుకున్న విధంగా సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తూ. .బీసీ మహిళా మంత్రిని అవమానిస్తున్న తీరును యావత్తు మహిళ లోకం తీవ్రంగా ఖండిస్తుందని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం మాజీ ఎంపీటీసీ ఆకుతోట లక్ష్మి తీవ్రంగా విమర్శించారు . శనివారం ఆమె విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకునే ఒక బీసీ మహిళా మంత్రిపైనే అగ్రవర్ణ కులాలకు చెందిన దొరహంకారులు ఇలాంటి నీచమైన కార్యక్రమాలకు



పాల్పడుతూ..కొండా సురేఖమ్మను మానసికంగా వేధించడం నీచమైన చర్యగా అభివర్ణించారు . పోరాటంలో ఓరుగల్లు రుద్రమదేవిగా.. ధీరత్వంలో ఝాన్సీ రాణిగా..సహనంలో భూమాతగా. .రూపంలో పార్వతీ దేవిగా..పేద ప్రజల పెన్నిధిగా పేరు ప్రఖ్యాతులు గాంచిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మహిళా ఫైర్ బ్రాండ్ కొండా సురేఖమ్మను టార్గెట్ చేస్తే బీఆర్ఎస్ కుక్కలకు పుట్టగతులుండవన్నారు. ఇప్పటికైనా నీతిమాలిన కుక్కలు కొండా సురేఖమ్మకు క్షమాపణలు చెప్పాలని..లేకుంటే బీసీల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు.

# యువత స్వయంకృషితో ఎదగాలి

**-భూపాలపల్లిఎమ్మెల్యే గండ్రసత్యనారాయణ రావు**

**టేకుమట్లఅక్టోబర్ 05 ప్రజాజ్యోతిన్యూస్ :**

మండలంలోని అంకుషాపూర్ గ్రామానికిచెందిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూనేటి రమేష్ యొక్క హోల్ సేల్ కిరాణా షాప్ ను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత తల్లిదండ్రులపై ఆధార పడకుండా ఉద్యోగ, వ్యాపార రంగల్లో రాణిస్తూ స్వయంకృషితో ఎదగాలని యువతవ్యాసనాలకు అలవాటుపడకుండా, సన్మార్గంలోతమకు నచ్చినపని చేసుకుంటూఆర్ధికంగా ఎదుగుతూ తమ తల్లిదండ్రులకు కుటుంబానికి భరోసాగా నిలవాలన్నారు. ప్రజలు కూడా యువత వ్యాపారాలను ప్రోత్సహిస్తూ చేయూత నివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీమండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వైనాల రవీందర్, మండల ప్రధాన కార్యదర్శి దసారపు సదానందం, ఉపాధ్యక్షుడు మాదం కొమురయ్య, మోతే రాజమౌళి, వివర్స్ సెల్ జిల్లాఅధ్యక్షుడు ఆడెపు సంపత్.యూత్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షుడు బండ శ్రీకాంత్, చిట్యాల మార్కెట్ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు, కాంగ్రెస్ నాయకులు కత్తి సంపత్. తోటగట్టయ్య, పొలాలసరోత్తం రెడ్డి. సంగీరవి, కొయ్యల చిరంజీవి, పందుగ శీను, పెరుమాండ్ల క్రాంతిగౌడ్, గ్రామశాఖ అధ్యక్షులు అల్లం ఓదేలు. నాయకులు నానవేణి రాజు. పండుగ అనిల్,అజయ్,వైనాల యశ్వత్, కొలుగురి అనిల్,పెసర్ విగ్నేష్, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ పదవి లో వివాదం

**-మాకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని పాత క్యాడర్ అలక**

**వర్ధన్నపేట అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి) :**

వరంగల్ జిల్లా వర్ధన్నపట మండలం ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి వివాదంగా మారింది. కాంగ్రెస్ పార్టీలో చైర్మన్ పదవి నాకంటూ నాకు కావాలని రెండు వర్గాల మధ్య పోటాపోటీ పెరిగింది. మండల తాసిల్దార్ కార్యాలయం వద్దకు వెళ్లి ఎమ్మార్వో కు కట్ర్యాల గ్రామస్తులు అర్హత ఉన్న వ్యక్తికి మార్కెట్ చైర్మన్ పదవి ఇవ్వాలని శుక్రవారం గజ్జల రాజు, సాంబరాజు, రాజు, సురేష్, సంతోష్, పిర్యాదు చేశారు. తప్పుడు ధ్రువపత్రాలు సృష్టించి తాను రైతు కాకపోయినా రైతును అని ధ్రువీకరించుకుని చైర్మన్ పదవికి పోటీపడుతున్నారని ఎమ్మార్వోకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు.

**-ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిన మార్కెట్ చైర్మన్ పదవి...**

వర్ధన్నపేట మండలంలో కాంగ్రెస్ పార్టీలో మూడు వర్గాలుగా ఉండడంతో, వర్ధన్నపేట కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ఎమ్మెల్యేకు తలనొప్పిగా మారిందని గుసగుసలు వినబడుతున్నాయి. మార్కెట్ చైర్మన్ పదవి, ఇంత వివాదం నడుస్తున్న ఎమ్మెల్యే పిలిచి మాట్లాడకపోవడం. మండల క్యాడర్ సలహా తీసుకోకుండా వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ పదవి పై నిర్ణయం తీసుకోవడంపై మండల క్యాడర్ పార్టీకి దూరం ఉంటామని



అవసరమైతే రాజీనామాకు సిద్ధం అని గుసగుసలు వినబడుతున్నాయి. ఎమ్మెల్యే బుజ్జగించిన మండల క్యాడర్ మా ప్రమేయం ఏమీ లేదు. మీ ఇష్టం వచ్చినట్టు చేసుకోండి అని అన్నారని విశ్వసనీయ సమాచారం. కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నమ్ముకుని ఉన్న మాకు సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదని కాంగ్రెస్ పార్టీ పాత క్యాడర్. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారిపై నీప్పులు చేరుగుతున్నారు. మండలంలో ఎక్కడ శంకుస్థాపనలు జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు జరిగిన సభలు జరిగిన కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన లీడర్లే ముందు వరుసలో ఉంటున్నారని అనుకుంటున్నారు. టిఆర్ఎస్ పార్టీలో వారే ముందు. ఎమ్మెల్యే , నియోజకవర్గ ప్రజా ప్రతినిధులతో సహా గతంలో కాంగ్రెస్ పార్టీలో ఏనాడు జండా మోయని వ్యక్తులు పదవులు అనుభవిస్తున్నారని కార్యకర్తలు మదన పడుతున్నారు.

# స్నేహితునికి ఆర్థిక సహాయం చేసిన బాల్యమిత్రులు.



**పర్వతగిరి, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :**

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామంలో ఏడవ తరగతి 1997 బ్యాచ్ కు చెందిన బాల్యమిత్రుడు అలుగునూరి రాజు యొక్క తండ్రి సమ్మయ్య అనారోగ్యంతో మృతిచెందగా బాల్యమిత్రుని కుటుంబాన్ని పరామర్శించి, 8200 ఆర్థిక సాయం అందించి, మేమున్నామని మనోధైర్యాన్ని ఆ కుటుంబానికి కల్పించారు. ఈ కార్యక్రమంలో బాల్యమిత్రులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రోత్ మేళ

**చిట్యాల( ప్రజా జ్యోతి) అక్టోబర్ 5 :**

మండల కేంద్రంలోని 4వ అంగన్వాడి సెంటర్లో గ్రోత్ మేళ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ వి భాగ్యలక్ష్మి నిర్వహించారు. సూపర్వైజర్ జయప్రద గ్రోత్ మేళా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డి డబ్ల్యు ఓ, డీఎంహెచ్ఓ సూచనల మేరకు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల పిల్లల బరువు ఎత్తుల పరీక్షలు ప్రతి నెల




చేయించాలన్నారు.తద్వారా పిల్లలలో లోపా పోషణ గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవచ్చు అన్నారు.ఆహారము వ్యక్తిగత శుభ్రత త్రాగే మంచినీరు వయసుల వారీగా ఇవ్వవలసిన టీకాల గూర్చి వివరించారు. 50 మంది పిల్లల బరువు ఎత్తుల పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ విజిత ఏఎన్ఎం అంగన్వాడి టీచర్ జ్యోతి పద్మ విజయ మహిళలు పిల్లలు పాల్గొన్నారు.

# మెప్మా కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 5 :**

భూపాలపల్లి మున్సిపల్ కార్యాలయం నందు మెప్మా సిబ్బంది, మరియు ఆర్పీలకు మెప్మా కార్యక్రమాలపై రివ్యూ సమావేశం



ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి పాల్గొని మెప్మా కార్యక్రమాలపై రివ్యూ నిర్వహించడం జరిగింది .అనంతరం మాట్లాడుతూ, మెప్మా కార్యక్రమాల్లో మహిళా శక్తికి సంబంధించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే డ్రైడే ఫ్రైడే ,బ్యాంకు లింకేజీ నూతన సంఘాల ఏర్పాటు గురించి మెప్మా సిబ్బందితో చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్ , మెప్మా డి .ఎం .సి రాజేశ్వరి, ఏ.డి.ఎం.సి శ్యాంబాబు సీ.వో నిర్మల మరియు ఆర్పి లు పాల్గొన్నారు.

# ఎస్టి.ఎఫ్ నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



**రాయపర్తి మండలం అక్టోబర్ ఐదు ప్రజా జ్యోతి :**

స్థానిక పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే హనుమాండ్ల యశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారము రాయపర్తి మండలం, పెరికేడు గ్రామంలో ఎస్ .డి.ఎఫ్ గ్రాంట్ నిధులతో మంజూరైనా సీసీ రోడ్ల నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవంలో పాల్గొనీ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపిన,బ్లాక్ అధ్యక్షులు జాటోత్ హమ్య నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ కార్యక్రమంల గ్రామ పార్టీ అధ్యక్షులు తీగల సాయిలు మరియు మండల ముఖ్య నాయకులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు దుస్తుల పంపిణీ



**చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్ 5 :**

మండలంలోని తిరుమలాపూర్ గ్రామ పంచాయతీ కార్మికులకు దసరా పర్వదినం సందర్భంగా శనివారం దుస్తుల పంపిణీ చేశారు.కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్మికులు, కారోబార్, ఫీల్డ్ అసిస్టెంట్లకు జత బట్టల ను పార్టీ నాయకులు అందజేశారు. సీనియర్ జర్నలిస్ట్ కొత్తపల్లి రామచంద్ర మూర్తి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ గ్రామంలో స్థానిక సంస్థల ప్రతినిధులు లేకపోవడంతో కొంత లోటు ఏర్పడిందని గమనించి, కార్మికులు బతుకమ్మ, దసరా పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని . ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గజ్జి రవి, ప్రధాన కార్యదర్శి గోలకొండ మహేష్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గోపగాని శివ, గ్రామ యూత్ అధ్యక్షుడు కలవేన ప్రవీణ్, సీనియర్ నాయకులు పువాటి వెంకన్న, గోపగాని చిన్న వెంకటేశ్వర్లు, నీరటి నారాయణ, ఎలగొండ చిరంజీవి, అరెల్లి యోగానందం, రాజేందర్, నరేష్, ఎలగొండ శ్రీకాంత్, కొర్రి మైసయ్య, జన్నె రవి, కొర్రి సాంబశివుడు, జన్నె రవి, కొర్రి నర్సయ్య, పెండ్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# కళాశాలలో బతుకమ్మ ఆటపాటలు

**చిట్యాల( ప్రజా జ్యోతి) అక్టోబర్ 5 :**

మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీదేవి ఆధ్వర్యంలో బతుకమ్మ ఆటపాటలతో ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఆటపాటలతో హొరెత్తించారు కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి మాట్లాడుతూ బతుకమ్మ గొప్పతనం గురించి పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ యుగంధర్ లెక్చరర్లు నాన్ టీచింగ్ స్టాఫ్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

# కలెక్టరేట్లో వెంకటస్వామి జన్మదిన వేడుకలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :**



కేంద్ర మాజీ మంత్రి, తెలంగాణ ఉద్యమ నేత గడ్డం వెంకటస్వామి 95వ జయంతిని శనివారం వరంగల్ కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. వెంకటస్వామి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారద పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గడ్డం వెంకటస్వామి పెద్దపెల్లి నియోజక నుండి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిచిన వ్యక్తి, బడుగు బహీనవర్గాలకు ఆశ జ్యోతిగా, కార్మిక నాయకుడుగా గొప్ప పేరున్న వారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావానికి ఎంతో కృషి చేశారు. వారి ఆశయ సాధనలో భాగమే తెలంగాణ రాష్ట్ర అవిర్భావం అన్నారు. తెలంగాణ చూసే వరకు తుది శ్వాస విడువనని అనే నినాదంతో అహర్నిశలు కృషి చేసారు. తెలంగాణ ఆవిర్భావం అనంతరం వారు స్వర్గస్తులైనారన్నారు ప్రపంచంలో ఎవ్వరూ ఎక్కడ పుట్టారో అన్నది కాదు.. సమాజానికి వారు ఏమి చేసారు అన్నదే ముఖ్యం అని, అలాంటి వారు ప్రజల మనసుల్లో సజీవంగా గుర్తించ గలుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏ. ఓ శ్రీకాంత్, సూపరిండెంట్ మంజుల, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ ఉత్సవాలు

**నర్సంపేట:ప్రజాజ్యోతి :**



తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక బతుకమ్మ సంబరాలు అని బాలాజీ విద్యా సంస్థల ఛైర్మన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. నర్సంపేట మండలం లక్నేపల్లి శివారు ప్రముఖ విద్యాసంస్థ బిట్స్ కళాశాలలో ముందస్తుగా సద్దుల బతుకమ్మ, దసరా వేడుకలను శనివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళాశాలకు చెందిన విద్యార్థినులు, అధ్యాపకులు తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఒక్కచోటకు చేర్చి బతుకమ్మ పాటలతో ఆడుకున్నారు. అనంతరం దసరా పండుగలో ప్రత్యేకమైన శమీ (జమ్మి) పూజను, రావణాసుర వధను చేశారు. చెడుపై మంచి విజయాన్ని ప్రతిబింబించేది దసరా అని ఛైర్మన్ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి అన్నారు. అధ్యాపకులు, విద్యార్థులు సాంప్రదాయ వస్త్రాలతో ఈ కార్యక్రమాలకు హాజరవ్వగా కళాశాలలో పండుగ వాతావరణం ఉట్టిపడింది. బిట్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీ.ఎస్. హరిహరన్, అకాడమిక్ కోఆర్డినేటర్ నారాయణ, ఏవో సురేష్, ఫణిందర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకుల పట్ల గీత కార్మికులకు శిక్షణ



**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :**

గీత కార్మికులు తాటి చెట్టు ఎక్కుతున్న సమయంలో గురయ్యే ప్రమాదాల నివారణ చర్యలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కాటమయ్య సేఫ్టీమోకుల పంపిణీ కార్యక్రమం బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గీత కార్మికులకు సేఫ్టీ మోకులపై శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కొడకండ్ల మండల కేంద్రంతో పాటు, రామవరం గ్రామంలో శిక్షణ కార్యక్రమాలను సేఫ్టీమోకు శిక్షకులు గీత కార్మికులకు వివరించారు. కాటమయ్య సేఫ్టీమోకులు గీత కార్మికులకు రక్షణ కవచంలా పనిచేస్తాయని సేఫ్టీమోకు శిక్షకులు గీత కార్మికులకు వివరించారు. గీత కార్మికులకు సేఫ్టీ మోకులను అందించటం పట్ల కొడకండ్ల గౌడ సంఘం అధ్యక్షుడు దేశగాని శ్రీశైలం గౌడ్, రామవరం గౌడ సంఘం అధ్యక్షుడు బొమ్మగాని వెంకన్న గౌడ్, గౌడ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు పోడిశెట్టి వెంకన్న గౌడ్ లు రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ పద్మ, ఎక్సైజ్ సిబ్బంది, కొడకండ్ల, రామవరం, ఏడునూతుల, నర్సింగాపురం, రంగాపురం గ్రామాల గీత కార్మికులు పాల్గొన్నారు.

# రాయల్ సిడ్స్"రణధీర్"పత్తి పంట పై అవగాహన సదస్సు





**-రణధీర్ పత్తి పంటతో రైతన్నకు పెట్టుబడి తక్కువ రాబడి ఎక్కువ**

**-రాయల్ కంపెనీ ప్రతినిధి రాయల అనిల్ కుమార్**

**గీసుగొండ,అక్టోబర్05(ప్రజాజ్యోతి):**
మండలంలోని ఎల్కుర్తి గ్రామంలో శనివారం రోజున రాయల్ సిడ్స్ రణధీర్ బిజీ.2 పత్తి పంట పై ప్రదర్శన క్షేత్రాన్ని ఏర్పాటు చేశారు.గ్రామానికి చెందిన గాధం సాంబయ్య తనకున్న రెండు ఎకరాలలో రణధీర్ పత్తి పంటను సాగుచేశాడు.ఈ సందర్భంగా రైతు సాంబయ్య మాట్లాడుతూ..రణధీర్ పత్తి పంటతో రైతులకు లాభాదయకమని,నిను గత నాలుగు సంవత్సరాల నుండి ఈ రకం పత్తి తో అధిక దిగుబడి పొందుతున్నానని అన్నారు.ప్రతి ఏటా పద్నులుగు నుండి పదిహేను క్వింటల్లా దిగుబడి వస్తుందని అన్నారు.పెట్టుబడి కూడా చాలా తక్కువని,అన్ని రకాల తెగుళ్లను తట్టుకుంటుందని తెలిపారు.అనంతరం రాయల్ కంపెనీ ప్రతినిధి రాయల అనిల్ కుమార్ మాట్లాడుతూ..రణధీర్ పత్తి చెట్టుకు ఎనబై నుండి తొంబై కాయలు కలిగి ఉంటుందని,పత్తి తీయుటకు కూడా చాలా సులభంగా ఉంటుందని తెలిపారు.పెద్ద పెద్ద కాయలు కలిగి తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన అధిక దిగుబడి వస్తుందన్నారు.ఈ క్షేత్రాన్ని నాలుగు వందల మంది రైతులు వచ్చి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిస్టిబ్యూటర్ కంపెనీ ప్రతినిధులు పి.మల్లారెడ్డి,బి.హరీష్,మేకల రాజు కుమార్ యాదవ్,తదితరులు పాల్గొన్నారు

# గ్రామాల అభివృదిలో భాగస్వాములు కావాలి

**-జనగామ జిల్లా పంచాయితీ అధికారి స్వరూపారాణి**

**బచ్చన్నపాట అక్టోబర్ 05(ప్రజాజ్యోతి):**
గ్రామాల అభివృద్దిలో" పంచాయతి లో పంచాయితి కార్యదర్శులతో పాటు సబ్బంది బాగస్వాములు కావాలని జనగామ జిల్లా పంచాయితీ అధికారి నాగపురి స్వరూపారాణి సూచించారు. బచ్చన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో నాలుగు రోజులుగా గ్రామ మంచినీటి సహకులకు ఇచ్చిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్లికార్జున్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో పనిచేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. తెల్లవారింది మొదలు రాత్రి వరకు ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడం జరుగుతుందన్నారు. పరిసరాలను, వీదులను, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నారని అన్నారు. అదే విధంగా మంచినీటి సహాయకులు మిషన్భగీరథ ద్వార నీటిని ట్యాంకుల్లో నింపి ప్రజలకు ప్రతీ రోజు అందిస్తున్నారని అన్నారు. వారంతా గ్రామంలో పైపులైన్ లీకేజీలు వెంట వెంట అరికట్టాలన్నారు. సింగిల్ఫేజ్, త్రీఫేజ్ మోటర్లను మరమ్మత్తు చేయడంలో ముందుండాలన్నారు. ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించుకోవాలన్నారు.




పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించడంలో మంచినీటి సహాయకులు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. ప్రజలకు మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ పొందిన సహాయకులకు సర్టిఫికెట్లు ఇచ్చి ఆమె అభినందించారు. కార్యక్రమంలో మిషన్భగీరథ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, మంచి నీటి సహాయకులు పాల్గొన్నారు.

# పెరిగిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి.**

**స్టేషన్ ఘనపూర్ ప్రతినిధి, అక్టోబర్ 05 ( ప్రజాజ్యోతి ) :**
మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో రెండు రోజులుగా జరిగిన సిపిఎం శాఖ మహాసభలకు శుక్రవారం సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విచ్చలవిడిగా పెట్రోల్ డీజిల్ ధరలు పెంచిందని పెరిగిన ధరల వల్ల సామాన్య ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. పెట్రోల్ ధరలు పెరగడంతో నిత్యవసర ధరలు కూడా ఆకాశాన్ని అంటాయని అన్నారు. ఈ మధ్యకాలంలో మంచి నూనె ధర కిలో ప్యాకెట్ కు 40 రు పెరిగాయని వాపోయారు. పప్పులు ఉప్పుల ధరలు కూడా అధికమయ్యాయని సామాన్యుడు కొనలేని స్థితి ఏర్పడుతుందని అన్నారు. పెంచిన పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని లేకుంటే ప్రజా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. ఈ మహాసభల్లో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు , ఇర్రి అహల్య పార్టీ మండల కార్యదర్శి మునిగెల రమేష్, జిల్లా కమిటీ సభ్యులు కోడెపాక యాకయ్య, గ్రామ కార్యదర్శి గట్ల మల్లారెడ్డి



తదితరులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన శాఖ మహా సభలలో 1వార్డు శాఖ కార్యదర్శిగా పిట్టల నరేందర్, 2వార్డుకు నెలమంచ రామిరెడ్డి, 3వార్డుకు వంగపండ్ల సోమయ్య, 4వార్డుకు రామగోని సతీష్, 5వార్డుకు పోలాసు కిష్టయ్య, 6వార్డుకు తొడెంగల ఐలయ్య, 7వార్డుకు లింగనబోయిన రాజులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పార్టీ మండల కార్యదర్శి మునిగల రమేష్ తెలిపారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ జెడ్పిటిసి గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, అక్టోబర్, 05 (ప్రజాజ్యోతి):-**
మండలంలోని నేలపోగుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గుగ్గిళ్ళ హరికృష్ణ తండ్రి చిన్న సోమయ్య ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం వడిచెర్ల గ్రామంలోని గండి పోశయ్య , రాసాల వెంకటేష్ కుటుంబాలను పరామర్శించారు. పరామర్శించిన వారిలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, కీసర దిలీప్ రెడ్డి, ఎలే మూర్తి, రమేష్, నీల మోహన్ , బిక్షపతి, బుషిగంపల ఆంజనేయులు, యూత్ నాయకులు చిటకోరుసంపత్, గంగాధర్, కోతి రాములు, గండి నర్సయ్య, గైని ప్రవీణ్ , శాడ బబ్లు, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ రవీందర్ కు శుభాకాంక్షలు తెలిపిన గుడి వంశీధర్ రెడ్డి



**లింగాల గణపురం, అక్టోబర్, 05 (ప్రజాజ్యోతి):-**
నూతనంగా తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన రవీందర్ ను కార్యాలయంలో మండల మాజీ జెడ్పిటిసి కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గుడి వంశీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లింగాల గణపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొల్లూరి శివకుమార్, కీసర దిలీప్ రెడ్డి, మూర్తి, బండ రమేష్, నీల మోహన్ ,కామెడీ బిక్షపతి, బుషిగంపల ఆంజనేయులు, యూత్ నాయకులు సంపత్, గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# రామాలయంలో ఘనంగా శ్రీ దేవీ నవరాత్రి రజతోత్సవాలు

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**
వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో గత 25 సంవత్సరాలుగా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు(రజతోత్సవం) నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శనివారం శ్రీ రామ భజన మండలి మహిళా విభాగం వారిచే 33 మంది మహిళ ముత్తైదువులకు సువాసిని పూజా కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. దక్షిణ, తాంబూలం, పసుపు, కుంకుమ, గంధం, అద్దం, దువ్వెన, కాటుక, గాజులు వంటి ద్రవ్యాలను మహిళలకు అందించారు. ఉదయం అమ్మవారిని చంద్రఘంట అవతారంలో అలంకరించి భక్తులకు దర్శనం గావించారు. గ్రామ పురోహితులు వేలిదే నరసింహమూర్తి, ప్రభాకర్ శాస్త్రి, భార్గవ్ శర్మ, ప్రదీప్ శర్మ ల మంత్రోచ్చరణాల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శ్రీరామ భజన మండలి మహిళా విభాగం సభ్యులు, స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి టీచరు ఓటరుగా నమోదు చేసుకోవాలి

**కొడకండ్ల / జనగామ, అక్టోబర్ 05 (ప్రజాజ్యోతి) :**

భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన టీచర్లు ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కోలా చంద్రమోహన్ శనివారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసిల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, ఎంఈఓ కార్యాలయాల్లో ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఓటరు నమోదు కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# చింతల్ ఆర్ఓబి బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం

**- ద్విచక్ర వాహనదారుడికి తీవ్ర గాయాలు**





**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి) :**

నగరంలోని చింతల్ ఆర్వోబి బ్రిడ్జిపై ఆటో, ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకెళితే శనివారం మధ్యాహ్నం చింతల్ బ్రిడ్జి పై నుండి ఫోర్ట్ రోడ్ వైపుగా వస్తున్న ఏపీ 36 ఏవి 0975 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న టిఎస్ 25 టి4465 నెంబర్ గల ఆటో ఢీకొట్టింది. ద్విచక్ర వాహనంపై ప్రయాణం చేస్తున్న శివనగర్ కు చెందిన విక్రమ్ అనే వ్యక్తి కాలుకు తీవ్ర గాయం అయింది. ఆటో డ్రైవర్ నిర్లక్ష్యం వల్లనే ఇట్టి ప్రమాదం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు. సంఘటన స్థలానికి స్థానిక ట్రాఫిక్, మిల్స్ కాలని పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం హాస్పిటల్ కు తరలించారు. సంఘటనపై విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# శాకాంబరిగా దర్శనమిచ్చిన అమ్మవారు

**- కాశీ విశ్వేశ్వర వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**



ద నగరంలోని 42 వ డివిజన్ రంగశాయిపేటలో కన్నుల పండుగగా శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అమ్మవారి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. మూడవ రోజు శనివారం శాకాంబరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. 108 రకాల నైవేద్యాలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూజ, మంగళహారతి, పవళింపు సేవలతో అమ్మవారిని కొలిచారు. ఈ కార్యక్రమంలో అమ్మవారి ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ ట్రస్ట్ చైర్మన్ బోలుగొడ్డు సారయ్య, మహిళా భక్తులు, యువకులు, స్థానికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ముస్తఫాపుర్ లో బహుజన బతుకమ్మ పోస్టర్ ఆవిష్కరణ

**బహుజన బతుకమ్మను విజయవంతం చేద్దాం**

**భీమదేవరపల్లి అక్టోబర్ 5 ప్రజా జ్యోతి.**

ఈ నెల 7న హుస్నాబాద్ లో జరిగే బహుజన బతుకమ్మ వేడుకలకి ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని, ఈ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్ (గోడ పత్రిక)ను శనివారం నాడు భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామంలో పలువురు నాయకులు, మహిళలతో కలిసి జేఏసి నాయకులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమములో మాడుగుల సంపత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అరుణోదయ కళాబృందం చే ప్రజా గాయకురాలు విమలక్క బహుజనులను ఉద్దేశించి ఆనాటి బతుకమ్మ ఏ విధంగా ఉందో చాటి చెప్పడానికి 7వ తేదీన హుస్నాబాద్ పట్టణానికి రావడం జరుగుతుంది .మహిళల పైన పెరుగుతున్న అత్యాచారాలు ను నిరసిస్తూ, స్త్రీలు గౌరవంగా జీవించే హక్కును చాటి చెబుతూ బహుజనుల బతుకమ్మను ఊరు వాడల ఉద్యమంగా జరుపుకోవడం జరుగుతుంది. డి. జే లతో, కోలాటాలతో కాకుండా గతంలో ఏ విధంగా అయితే బతుకమ్మ పండుగను జరుపుకున్నామో ఆ విధంగానే జరుపుకొనుటకు కార్యక్రమాలు చేస్తూ బహుజనులను చైతన్య పరుస్తుంది కాబట్టి హుస్నాబాద్ నియోజకవర్గ



మహిళా సోదరిమణులు అధిక సంఖ్యలో పాల్గొని బహుజన బతుకమ్మను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మాడుగుల సంపత్, ఎర్ర కార్తీక్, కొయ్యడ లలిత, రొంటాల గంగ, ఇల్లందుల సంపూర్ణ ,జయ, ఎడ్ల శంకర్ ,మాడుగుల దయాకర్, ప్రభాస్ ,గూడూరు విజయ్, సిద్దమల్ల రామకృష్ణ ,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేయూత

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 05(ప్రజాజ్యోతి) :**

మానుకోట జిల్లా మున్సిపాలిటీ కేంద్రంలోగల గాంధీ పార్క్ నందు మున్సిపాలిటీ కార్మికులకు నిత్యవసర సరుకులు, న్యూట్రిషన్ కిడ్స్ అందజేసిన లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రోయ్యూరి సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ ధారావత్ రెడ్డి నాయక్, శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ ప్రతినిధులు. మానుకోట జిల్లాలో గత రెండు నెలలుగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ సఫాడ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి హాస్పిటల్ ప్రారంభించి, ఉచితంగా పేదలకు కాట్రాక్ సర్జరీ ఉచితంగా చేయడానికి తమ వంతుగా హాస్పిటల్ ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ హైదరాబాద్ షేపార్డ్ ఆధ్వర్యంలో సుమారు 50 ఉచిత ఆపరేషన్లు నిర్వహించారు. అదేవిధంగా మహబూబాబాద్ జిల్లాలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వర్షానికి కొన్ని గ్రామాలు అతలాకుతలమై ఎన్నడూ లేని విధంగా భారీ నష్టాన్ని చెవి చూసింది. ఈ సందర్భంలో రైతులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు, కార్మికులకు, రోజువారీ కూలీలకు గతంలో లాగా పని లేకుండా పోయింది. కావున శ్రీ సత్య లయన్స్ క్లబ్ హైదరాబాద్ షేపార్డ్ ఆధ్వర్యంలో సుమారు 150 గ్రామాల పేద ప్రజలకు, వితంతులకు, నిరుపేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తూ తమ వంతుగా సహాయం చేస్తున్నారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, గ్రామాలలో ఉండే పేద ప్రజలు సరిగ్గా తిండి లేక, పేద కుటుంబంలో పుట్టిన కారణంగా వారికి ఎలాంటి ఆదాయ వనరులు లేక ఇబ్బంది పడుతున్న తరుణంలో లయన్స్ క్లబ్ హైదరాబాద్ షెఫర్డ్ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిడ్స్ అందించి వారికి మనోదయాన్ని కల్పిస్తున్నారు. అదేవిధంగా జిల్లాలో ఉన్న సుమారు 3000 మంది టీబీ రోగిగస్తులకు రోజు వారి విధంగా లయన్స్ క్లబ్



హైదరాబాద్ షేపార్డ్ ఆధ్వర్యంలో పాలు, పండ్లు, గుడ్లు, విటమిన్స్ కలిగిన వస్తువులు, న్యూట్రిషన్ కిడ్స్ ఆరు నెలలకు సరిపడా అందజేస్తూ మహబూబాబాద్ జిల్లాలో తమ వంతుగా ముందుకు వెళ్తున్నారు. మహబూబా జిల్లా కేంద్రంలో తాహసిల్దార్ ఆఫీస్ ఎదురుగా శ్రీ సత్య లయన్స్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్ ఉచితంగా కాట్రాక్ సర్జరీ చేస్తూ, మానుకోట జిల్లాలో ప్రతి గ్రామంలో క్యాంపులు నిర్వహించుతూ తమవంతుగా కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వైద్యులు డాక్టర్ జగదీశ్వర్, లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ షెఫర్డ్ చైర్మన్ లయన్ రొయ్యూరు సురేష్, సెక్రటరీ లయన్ డాక్టర్ రెడ్డి నాయక్, శ్రీ సత్య లయన్ చారిటబుల్ ట్రస్ట్ కంటి హాస్పిటల్, బేరా సొసైటీ ప్రతినిధులు, మాజీ ఎంపీటీసీ మంగిలాల్ నాయక్, మాజీ సర్పంచ్ రమేష్ నాయక్, రమేష్, మేనేజర్ బాలునాయక్, మున్సిపాలిటీ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

# శ్రీ వేట వెంకటేశ్వర స్వామి నీ దర్శించుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య నూతన ధ్వజస్తంభం కరపత్రం ఆవిష్కరణ

**గార్ల,అక్టోబర్ 5(ప్రజా జ్యోతి) :**



గార్ల మండలంలోని మర్రిగూడెం గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి శ్రీ వేట వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న ఏమ్మెల్యే కోరం కనకయ్య కు ఆలయ అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారిని దర్శించుకున్న ఏమ్మెల్యే ఆలయ ప్రాంగణంలో ఎండోమెంట్ అధికారి సమత సమక్షంలో శ్రీ వేట వెంకటేశ్వర స్వామి నూతన ధ్వజస్తంభ కర పత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం మర్రిగూడెం లోని భూక్యా కాంతారావు ఆధ్వర్యం లో దేవి నవరాత్రులలో భాగం గా కనకదుర్గమ్మ అమ్మ వారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గ ప్రసాద్, పుల్లగండం రమేష్ బాబు, కందునూరి ఉపేందర్,గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, గార్ల సొసైటీ డైరెక్టర్ శీలంశెట్టి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా నాగేశ్వరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మండ రాము, లాయర్ భూక్యా హరి,పాలత్య కిషన్,భూక్యా కస్నా నాయక్ మల్లిబాబు,భూక్యా అశోక్, భూక్యా రాంసింగ్, ఎర్ర భద్రు, భిక్కు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

# తూర్పు కోటలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లు

**- సద్దుల బతుకమ్మ, దసరా ఏర్పాట్లను పరిశీలించిన ఉత్సవ కమిటీ నాయకులు**

**వరంగల్ సిటీ, అక్టోబర్ 5 (ప్రజాజ్యోతి):**

నగరంలోని 37వ డివిజన్ ఖిలా వరంగల్ తూర్పు కోటలో సద్దుల బతుకమ్మ, దసరా వేడుకల ఏర్పాట్లను శనివారం తూర్పుకోట బతుకమ్మ, దసరా ఉత్సవ కమిటీ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ అధ్యక్షులు, స్థానిక కార్పొరేటర్ బోగి సువర్ణ సురేష్ మరియు కమిటీ సభ్యులు మాట్లాడుతూ మహిళల పెద్ద పండగ సద్దుల బతుకమ్మ ఆడటానికి కావాల్సిన గ్రౌండ్ క్లినింగ్ మరియు దసరా ఏర్పాట్లలో భాగంగా అన్ని పార్టీలు మరియు అన్ని కులాలతో కలిపి ఉత్సవ కమిటీ వేసుకొన్నామని మహిళలకు ఏలాంటి ఇబ్బంది కలుగకుండా కావలిసిన ఏర్పాట్లు అన్ని చూసుకుంటామని తెలిపారు. ప్రజలందరి సౌకర్యం కోసం కావలసిన గ్రౌండ్, లైటింగ్స్, సౌండ్స్ మరియు మంచినీటి ఏర్పాట్లు చేస్తామని, అలాగే కోట కింద మరియు గొల్ల గండి రెండు చోట్ల అన్ని బతుకమ్మలో ఉత్తమ బతుకమ్మలను సెలక్ట్ చేసి బహుమతులు ఇస్తామని తెలిపారు. వివిధ కమిటీల ఎన్నిక కల్చరల్ కన్వీనర్ బేడద వీరన్న, బంగారి శ్రీను, గన్నారపు రమేష్, చుంచు జగదీశ్, కోశాధికారి అర్షం రాంబాబు, ప్రచార కమిటీ బోలుగోడ్డు సతీష్ లతో పాటు ఐదుగురితో సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ నాయకులు కందిమల్ల మహేష్, బెదదా వీరన్న, వనపర్తి ధర్మరాజు, బోలుగోడ్డు శ్రీనివాస్, బంగారి శ్రీనివాస్, చుంచు జగదీశ్,



గన్నారపు రమేష్, బిల్లా కిషోర్, బోలుగోడ్డు సతీష్, తోర్రి రాజమల్లు, శ్రీధర్ రెడ్డి, పెసరు కుమార్, బేర నరేందర్, బంగారి నవీన్, సుంచు వీరేశం, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

---

# బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడిగా మారపల్లి మోహన్

**శాయంపేట, అక్టోబర్ 5 ప్రజా జ్యోతి :**

బిఆర్ఎస్ పార్టీలో కష్టపడ్డ కార్యకర్తలకి గుర్తింపు ఉంటుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ వరంగల్ జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి రెడ్డి బిఆర్ఎస్ కార్యకర్తలకి సూచించారు. వీరి ఆదేశానుసారం శాయంపేట మండల బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడిగా మారపల్లి మోహన్ ని ఎన్నుకున్నట్లు శాయంపేట మాజీ ఎంపిపి మెతుకు తిరుపతి రెడ్డి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో శాయంపేటలో బిఆర్ఎస్ జెండా ఎగురేస్తామని ధీమా వ్యక్తం చేసారు.రానున్న రోజుల్లో మరిన్ని కమిటీలు వేసి బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. మారపెల్లి మోహన్ మాట్లాడుతూ నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ మాజీ జెడ్పి చైర్ పర్సన్ గండ్ర జ్యోతి, శాయంపేట బిఆర్ఎస్ సీనియర్ కార్యకర్తలకి, నా సహచరులకి కృతజ్ఞతలు తెలియజేసారు. శాయంపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోసం, స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విజయ -విజయ్, మాజీ సర్పంచ్ లు అరికల్ల ప్రసాద్, సంజీవరావు, శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ కుమార్, గాదె రాజేందర్, సంజీవరావు ముఖ్య నాయకులు కరుణ్ బాబు పాల్గొన్నారు.




---

# బాబా గుడిలో దొంగలు పడ్డారు



**-హుండీతో సహ పరార్**

**-గతంలో కూడా ఇవే సంఘటనలు పునరావృతం**

**భీమదేవరపల్లి అక్టోబర్ 4 ప్రజా జ్యోతి :**

ఎక్కడ ఏమి లేని వారికి దేవుడే దిక్కు అని అంటారు. కానీ దేవుడికే దిక్కులేని సంఘటన మండలంలోని కొత్తపల్లి గ్రామంలో సాయిబాబా గుడిలో చోటుచేసుకుంది. గతంలో ఇదే గుడిలో దొంగలు హుండీలను ఎత్తుకెళ్లి గ్రామ పరిసరాలలో పగలగొట్టి డబ్బులను దొంగిలించారు. మళ్లీ అదే తరహాలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు హుండీ ఎత్తుకెళ్ళారు. యధావిధిగా హుండీని పగలగొట్టి హుండీలో ఉన్న మొత్తం సొమ్మును దొంగిలించారు. సీసీ కెమెరా రికార్డును పరిశీలించగా ఇద్దరు చోరులు దేవాలయ ప్రహరీ గోడ దూకుతుండగా, ఒక వ్యక్తి హెల్మెట్ ధరించి మరొక వ్యక్తి మాస్కు ధరించి ఉన్నారని సమాచారం. కానీ అన్ని తెలిసిన వారే ఈ దొంగతనానికి పాల్పడి ఉంటారని గ్రామస్తులు చెబుతున్నారు. ఎందుకంటే గతంలో కూడా జరిగిన సంఘటనలు ఇదేవిధంగా ఉండడంతో పలు అనుమానాలను గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా నిఘా నేత్రాలకు దొరకకుండా దొంగలు సాంకేతిక పరిజ్ఞానంతో బయటపడుతున్నారు. దొంగలను ఆ దేవుడే గుర్తు పట్టి వారికి తగిన శిక్ష విధిస్తాడని ఆస్తికులు నమ్ముతున్నారు. క్లూస్ టీం పరిసరాలు పరిశీలించి ఆధారాలు సేకరిస్తున్నారని సమాచారం.

---

## ప్రశాంతంగా ముగిసిన డీఎస్సీ 2024 అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన.

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, అక్టోబర్ 5 :**

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డీఎస్సీ 2024 ద్వారా వివిధ కేటగిరీలలో సెలెక్ట్ కాబడిన 581 మంది అభ్యర్థులను పిలవగా వివిధ కేటగిరీలలో 33 మంది అభ్యర్థులు సర్టిఫికెట్ల పరిశీలనకు వివిధ కారణాలతో గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి యం. రాజేందర్ తెలియజేశారు. మొత్తం మీద అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రశాంతంగా ముగిసిందని వారు తెలియజేశారు.

## తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట కేంద్రాలను సందర్శించిన కేరళ బృందం



**పాలకుర్తి అక్టోబర్ 05( ప్రజా జ్యోతి ) :**

మండలం లోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చారిత్రిక నేపథ్యం గల వీర తెలంగాణ యోధురాలు చాకలి ఐలమ్మ. నాటి దేశముకు రాపాక రామచంద్రారెడ్డి ఆగడాలను గురించి ఆదివారం కేరళ బృందనికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న,ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య. చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్. ఎస్ డబ్ల్యూ యు ఎఫ్ జిల్లా నాయకులు జె నాగేశ్వరరావు. రాయల శ్రీనివాసరావు. జక్కంపూడి కృష్ణ కేరళ బృందానికి నాటి చరిత్రను వివరించారు అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం పురిటి గడ్డను చూసి వారి హృదయం పులకించి పోయిందని, సాయిధ పోరాటం ప్రపంచ చరిత్ర లో ఉందని సిపిఎం పార్టీ నిర్వహిస్తున్న పోరాటాల వైపు దేశం ఎదురు చూస్తుందన్నారు. ఎర్రజెండా రాజ్యం వస్తేనే దేశంలో ప్రజలు బ్రతుకులు మారుతాయిని,ఎర్రజెండా రాజ్య స్థాపన కోసం వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమాలు నిర్వహించాలని తెలిపారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కొమరం భీమ్ విగ్రహాల ఏర్పాటుకు సన్నాహాలు

**గంగారం అక్టోబర్ 5 (ప్రజా జ్యోతి) :**

గంగారం మండల కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత డా.బీ ఆర్ అంబేద్కర్ ఆదివాసీల ఆరాధ్యుడు, ఆదివాసీ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత కొమరం భీం విగ్రహాలను గంగారం మండల కేంద్రంలో ఏర్పాటుకు సన్నాహాలు చేస్తున్నట్లు తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర్క యాదగిరి తెలిపారు.శనివారం గంగారం గ్రాడ్యుయేట్స్ యూనియన్ ఆధ్వర్యంలో గంగారం గ్రామ దొర పటేళ్లు, పెద్దలు,ఉద్యోగులు, విద్యార్థులు, యువజనులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.కొమరం భీం డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని సమాలోచన చేయడం జరిగింది. నెల రోజుల్లో ఈ ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొలకం వీరాస్వామి, లక్మినర్సు, పెనుక రామయ్య, జేజ్జరి శివకృష్ణ, చింత బక్కయ్య, జే నరసింహారావు, జే సమ్మయ్య, ఎడల్లపల్లి శంకర్, చింత రంజిత్ జె వెంకటయ్య, మింతిని సురేష్,యువకులు తదితరులు పాల్గొన్నారు

# అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య

**- చికిత్స పొందుతూ ఎంజీఎం లో మృతి**

**ఆత్మకూర్, అక్టోబర్ 05, (ప్రజా జ్యోతి):**



అప్పుల బాధతో కౌలు రైతు ఆత్మహత్య చేసుకున్న సంఘటన హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆత్మకూరు మండలం తిరుమలగిరి గ్రామానికి చెందిన కాట్రేవుల సాంబశివుడు (29) అనే యువరైతు గత ఆరు సంవత్సరాల నుండి 8 ఎకరాలు కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తున్నారు. ఎంత కష్టపడ్డా కూడా దిగుబడి రాకుండా, పంటకు తెగులు సోకడంతో పంటలు దెబ్బతిని పెట్టిన పెట్టుబడులు రాక చేసిన అప్పులకు మిత్తిలు కట్టలేక ఆర్థికంగా చితికిపోయారు. ఈ సంవత్సరం 8 ఎకరాలను కౌలుకు తీసుకున్నాడు. ఎంతో కష్టపడి పంటలు సాగు చేస్తున్న కూడా ఈ సంవత్సరం పంటలు దెబ్బతినడంతో మానసికంగా కృంగిపోయాడు. రోజు రోజుకు ఆర్థిక భారం పెరగడంతో పాటు కుటుంబ పోషణ, పిల్లల చదువుల కోసం ఏమి చేయాలని కుటుంబ సభ్యులతో ఆవేదన వ్యక్తం చేసే వారన్నారు. రోజు వారీగా వ్యవసాయ పంట చేను వద్దకు వెళ్లి చూసిన సాంబశివుడు జీవితంపై విరక్తితో గురువారం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డట్లు గ్రామస్తులు తెలిపారు. చుట్టుపక్కల వారు 108 లో వరంగల్ ఎంజీఎం కు తరలించగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందాడు. మృతిని భార్య లావణ్య ఫిర్యాదు మేరకు ఆత్మకూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దార్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రావణాసురవధకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కు ఆహ్వానం

**-ములుగులో జరిగే వేడుకకు రావాలని విజ్ఞప్తి చేసిన కమిటీ సభ్యులు**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**

ములుగు జిల్లా కేంద్రంలో దసరా పర్వదినం సందర్భంగా గత 23 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న రావణాసుర వధ ఉత్సవానికి రావాలని ఆధ్మాత్మిక వాది,బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ను ఉత్సవ కమిటీ అధ్యక్షుడు గంద్రకోట కుమార్ ఆహ్వానించారు.ఈ మేరకు శనివారం కరీంనగర్ లో బండి సంజయ్ ని కలిసి ఉత్సవ కమిటీ సభ్యులు రావణాసురవధ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.దసరా పర్వదినాన్న పురస్కరించుకొని నిర్వహించే కార్యక్రమం కన్నులపండుగా జరుగుతోందని,ఫైర్ వర్క్స్, సాంస్కృతిక,జానపద కళాకారుల ప్రదర్శనలు, మిరుమిట్లు గొలిపే బాంబుల మోతల నడుమ ఉత్సవం నిర్వహణ జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమానికి ప్రతీసారి ఒక వక్త వచ్చి ధర్మ సందేశాలను వినిపిస్తారని వెల్లడించారు.అదేవిధంగా ఒక్కో రంగంలో సేవలు అందించిన ప్రముఖులకు సన్మానం చేపడుతామని,ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ములుగు ప్రజలకు ఆధ్మాత్మికతపై సందేశం ఇవ్వాలని కేంద్ర మంత్రి బండి సంజయ్కు విన్నవించారు.అయితే దుర్గామాత దీక్ష చేపట్టిన ఆయన దీక్ష విరమణ అనంతరం వస్తానని వారు చెప్పినట్లు గంద్రకోట కుమార్ తెలిపారు.ఈ ఆహ్వాన కార్యక్రమంలో సామాజికవేత్త కృష్ణారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు బైకాని ఓదెలు,మాదం కుమార్,భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జనగామ గుండ్ల గడ్డ కృష్ణబావి దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



**జనగామ జిల్లా అక్టోబర్ 05(ప్రజాజ్యోతి :**

జనగామ గుండ్లగడ్డ కృష్ణ బావి వద్ద గత 9 సంవత్సరాలుగా అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారు. అక్కడి ప్రజలకు అనుకున్న కోరికలు నెరవేర్చే తల్లిగా ప్రగాఢ నమ్మకం. అక్కడి ప్రజలు అంగరంగ వైభవంగా దేవీ నవరాత్రులు జరుపుకుంటున్నారు. అమ్మవారి అన్న ప్రసాద దాత గౌళికార్ శివప్రసాద్, జ్యోతి దంపతులు వారి కుమారులు శ్రీథన్ అద్విత్ కార్తికేయ, కూతురు అధిత్రి త్రిపుర యూస్ఏ వారు లి నిర్వహణ శ్రీ గణేష్ దుర్గ భవాని యూత్ లి. పురోహిత్ కృష్ణచార్యులు వారి కరకమలములచే, గట్టు దామోదర్, కొండ వీరేశం, బండవరం రాజేష్, శేషు విరాట్ జీ, దుబాయ్ శ్రీనివాస్, గుదినీయ త్రీయంబకేష్, చెల్లోజు నవీన్ కుమార్, ఆకుల నరేష్, గోగికార్ శివాజీ, బొల్లం ఎనగందల సుధాకర్, కార్తీక్, ఎర్రగుంట్ల రమేష్, కొత్తపల్లి సత్తయ్య, బొడ్ల సాయి దత్త, మామిడిపల్లి శంకరు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుంది

**-బిఆర్ఎస్ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరు**

**-పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

**పాలకుర్తి అక్టోబర్ 05( ప్రజా జ్యోతి )**



తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని బిఆర్ఎస్ నాయకుల మాటలు తెలంగాణ ప్రజలు నమ్మరని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ రైతుల రుణమాఫీ పై బీఆర్ఎస్ పార్టీ నేతలు మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేవలం వడ్డీ మాఫీ చేసి రైతులను మోసం చేశారని రుణమాఫీ పై దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని విమర్శించారు. ఖమ్మంలో గిరిజనుల రైతులు తమ సమస్యల పరిష్కరించాలని ధర్నా చేస్తుంటే తీవ్ర వాదులలాగా బేడీలు వేసి పోలీస్ స్టేషన్ కు తరలించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీ దని విమర్శించారు నియోజకవర్గం లో మాజీ మంత్రి దయాకర్ రావు రుణమాఫీ అడిగిన రైతులను పోలీసుల చేత బయటకు పంపించారని విమర్శించారు .మాజీ మంత్రి హరీష్ రావు మల్లన్నసాగర్ రైతుల వద్దకు వెళ్లి రైతులతో మాట్లాడితే బాగుంటుందని నియోజకవర్గానికి వచ్చి విమర్శలు చేయడం తగదని వాస్తవాలు గ్రహించి మాట్లాడాలని అన్నారు .గత ప్రభుత్వం పంటల బీమాను రద్దుచేసి రైతులకు మోసం చేసిందని అన్నారు. అధికారం పోగానే రైతులు గుర్తొచ్చారని, గతంలో దొడ్డు రకం బియ్యం వేయవద్దని రైతులకు సూచించిన ప్రభుత్వం నేడు దొడ్డు రకం బియ్యం పై మాట్లాడటం ఏమిటని అన్నారు కాంగ్రెస్ పైబురదజల్లే ప్రయత్నం మానుకోవాలని నియోజకవర్గంలో అభివృద్ధి కోసం సూచనలు సలహాలు ఇవ్వాలని ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయకూడదని ఆమె అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు దృఢ సంకల్పంతో అమలు చేస్తున్నట్లు ఆమె చెప్పారు. రుణమాఫీ కానీ రైతులందరి వివరాలు సేకరిస్తున్నామని టెక్నికల్ ఇబ్బంది ఉన్న వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ హమ్యా నాయక్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి నల్ల శ్రీరాములు సురేష్ సంతోష్ నాయకులు నిరంజన్ రెడ్డి తిరుపతి రెడ్డి జలగం కుమార్ బొమ్మగాని భాస్కర్ పోగు శ్రీనివాస్ ఎ.రాఘవరావు మారం శీను యాకాంతరావు నాగయ్య రమేష్ మహేందర్ రెడ్డి భార్గవ్ యాకాంతరావు వెంకన్న సునీల్ చంద్రయ్య భాస్కర్ కుమార్ యాకూబ్ కిషన్ నాయక్ తదితరులున్నారు.

## యువత స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా ఎదగాలి

**- బిజెపి మాజీ ఎమ్మెల్యే ధర్మారావు**

**మరిపెడ అక్టోబర్05 (ప్రజా జ్యోతి)**



చదువుకున్న యువత కేవలం ఉద్యోగాల పైనే కాకుండా తమకున్న నైపుణ్యాలను వినియోగించుకుని స్వయం ఉపాధి కల్పించుకోవాలని, ఆర్థికంగా అభివృద్ధి చెందాలని బిజెపిమాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావుఅన్నారు.మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో రామా విలాస్ వీధిలో ఏర్పాటు చేసిన నూతన తార ఇరానీ చాయ్ అండ్ బ్రేకర్స్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా మార్తినేనిధర్మారావు పాల్గొని రిబ్బన్ కట్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ధర్మారావు మాట్లాడుతూ..యువత ఆర్థికంగా ఎదగాలి. వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడి నలుగురికి ఉపాధి కల్పిస్తూ సమాజంలో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని అని అన్నారు. ఇరానీ చాయ్ హోటల్ ప్రొప్రైటర్ భూక్య శ్రీనివాస్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపిడోర్నకల్ ఇంచార్జ్ సంగీత భూక్య కాంతమ్మ, బిజెపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ఏకశిల జూనియర్ కళాశాలలో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు







**హన్మకొండ, అక్టోబర్05(ప్రజా జ్యోతి):**

బతుకమ్మ వేడుకలలో భాగంగా నగరంలో ఏకశిలా జూనియర్ కళాశాలలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. విద్యార్థులు , ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో ఆకర్షణీయంగా, అందంగా బతుకమ్మలు పేర్చారు. బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ పండుగను నిర్వహించుకున్నారు. పిల్లలు భారత జాతి సంస్కృతిని, సంప్రదాయాన్ని చాటే విదంగా అందంగా దుస్తులు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పూజిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్బంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతి రెడ్డి పిల్లలకు, తల్లిదండ్రులకు అందరికి బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ సుధాకర్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది ఉమా, సుష్మ, స్వాతి, అనూష , విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని బతుకమ్మ సంబురాలు ఆకాశానంటే విధంగా ఆట పాటలతో ముగించారు.

# రావణ వద కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...

**– తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తూముల సదానందం**

**హన్మకొండ, అక్టోబర్05(ప్రజా జ్యోతి):**

హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలి ప్రాంగణంలో దసరా పండుగ రోజు నిర్వహించబోయే రావణ వద కార్యక్రమాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ సంఘం అధికార ప్రతినిధి తుముల సదానందం అన్నారు కేంద్రంలో వివిధ ప్రభుత్వ అధికారులకు వినతి పత్రం అందజేస్తూ వారు మాట్లాడుతూ ఎల్కతుర్తి బస్టాండ్ కుడలిలోని అంబేద్కర్ విగ్రహ ప్రాంగణంలో రావణ వద కార్యక్రమం చేసి అంబేద్కర్ ఆశయాలను హేళన చేసినట్టు అని అంబేద్కర్ సిద్ధాంతాలను కించపరిచినట్లు అవుతుంది అని ఇది ఎంతవరకు సమంజసమని వారు అన్నారు రాజ్యాంగ విరుద్ధంగా ఇలాంటి కార్యక్రమాలు చేసినట్లయితే చట్టపరంగా అలా చేసిన వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ స్థానిక ఎస్సై, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మరియు మండల రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేస్తూ మెమోరండం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ



రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల చెరలు, మండల అధ్యక్షులు ఆర్యన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి శనిగరపు వెంకటేష్, దామర కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కడారి రాజేందర్, అంబేద్కర్ సంఘ నాయకులు సాతురి రాజమౌళి, గొర్రె థామస్, పెండ్యాల సుదర్శన్, గంగారపు పాపయ్య, సాతురి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ పార్లమెంట్ సభ్యుడు వెంకటస్వామికి ఘనంగా నివాళి

**హన్మకొండ, అక్టోబర్05(ప్రజా జ్యోతి):**

హనుమకొండ నక్కల గుట్టలోని ఎన్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం విద్యుత్ భవన్లో మాజీ పార్లమెంట్ సభ్యుడు జి వెంకటస్వామి 95 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డైరెక్టర్లు బి. ఆశోక్ కుమార్, వి. తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్ , సి.జి.ఎంలు కె. రాజుచౌహాన్, రవీంద్రనాథ్ , బికంసింగ్ , జి.ఎంలు దేవేందర్, మాధవరావు, వేణు బాబు , నాగప్రసాద్, వెంకటకృష్ణ , శేషారావు , సత్యనారాయణ , మల్లికార్జున్, కంపెనీ సెక్రటరీ కె . వెంకటేశం, ఇంజనీర్స్, అకౌంట్స్, పి అండ్ జీ ఉద్యోగులు, ఆర్టిజన్స్ తదితరులు పాల్గొన్నారు.



# 11కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ అంతరాయం

**– టీజీ ఎన్పీడీసీఎల్ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి.అశోక్**

**హన్మకొండ, అక్టోబర్05(ప్రజా జ్యోతి):**

11కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా నేడు హసన్పర్తి మండలంలోని నారాయణ నగర్,శ్రీనివాస్ కాలనీ, మంత్రపురి కాలనీ, బసవ రెడ్డి టౌన్షిప్, కిడ్స్ కాలేజ్ ఆపోజిట్ గ్రీన్ వుడ్ స్కూల్ ఏరియాలలో ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు విద్యుత్ కు అంతరాయం కలగనున్నట్లు టీజీ ఎన్పీడీసీఎల్ హాసన్ పర్తి అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ పి. అశోక్ తెలిపారు. విద్యుత్ అంతరాయం కలిగే గ్రామాలలోని ప్రజలు, రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

# ఎస్ వి కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు..

**–ముఖ్యఅతిథిగా హనుమకొండ జిల్లా వైద్య అధికారి లలితాదేవి.**



**పరకాల, అక్టోబర్ 05, ప్రజా జ్యోతి.**

పరకాల పట్టణంలోని ఆర్ ఆర్ గార్డెన్స్ లో ఎస్ వి కళాశాల యాజమాన్యం అధ్వర్యంలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హనుమకొండ జిల్లా వైద్య అధికారి డాక్టర్ లలిత దేవి, డిఐ ఇ ఒ గోపాల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య అధికారి మాట్లాడుతూ ఎస్ వి కళాశాలలో చదువుకున్న తాను ప్రస్తుతం ఉన్నతోద్యోగం చేస్తున్నానని తెలిపారు. తనలాగే ఎంతో మందిని ఉన్నతమైన స్థాయిలో నిలిచారని గురిచేశారు. ఈ కాలేజిలో చదవడం అదృష్టమని విద్యార్థులను ఉద్దేశించి అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సిరికొండ శ్రీనివాస చారి మాట్లాడుతూ విద్యార్థులు భవిషత్తులో ఉన్నత లక్ష్యాలను చేరాలంటే విద్య, విజ్ఞానం తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ శోభారాణి, డైరెక్టర్ డాక్టర్ అభితేజ, వైస్ ప్రిన్సిపాల్ శివాజీ గణేష్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శాకాంబరీ దేవిగా అమ్మవారు.



**పరకాల, అక్టోబర్ 05, ప్రజా జ్యోతి :**

పరకాల పట్టణంలోని కనక దుర్గమ్మ, మదన పోచమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 3 వ రోజు శాకాంబరీ దేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజల అనంతరం పరకాల సీఐ క్రాంతి కుమార్, మున్సిపల్ కమిషనర్ నర్సింహ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బండి సారంగపాణి, దేవునూరి మేఘనాథ్, నాగెల్లి రంజిత్, ఇంగిలి వీరేష్ రావు, మూసినిపల్లి శివ ప్రసాద్, కంచం రవి, నిఖిల్, సాయి, రాకేష్, రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.